

# మధుర స్వప్న

ఇల్లిందల సరస్వతీదేవి

చల్లటిగాలి మందంగా వీచటం మొదలు పెట్టింది తడకల ఆవరణంలో నులకమంచాలమీద పడుకున్న రోగులకు అప్పుడప్పుడే కన్ను మలగుతున్నది శారీరకమైన బాధలు ఒక్కొక్కటే చేత్తో తీసేసినట్టుగా నిద్రలోకి జారుకుంటున్నారు

తెల్లవార్లూ "అమ్మా, అబ్బా" అంటూ మూలుగుతూ ఉంటారు రోగులు వాళ్ళ మూలుగులు ఆ తోటలో చెట్లకొమ్మలలోనుంచి అరమైలు దూరాన ఉన్న ఊళ్ళోకి వినబడుతూ ఉంటాయి

ఉదయం ఆరుగంటలకు ఎర్రంచు తెల్లచీరె కట్టుకుని – దానిమీద తెల్లటి రవిక తొడుక్కుని – తలవెంట్రుకలు జారకుండా గట్టిగా ముడివేసుకుని – దానిమీద తెల్లటిబట్ట కట్టుకుని – చందమామలాంటి ముఖానికి దృష్టి తగలకుండా పెద్దబొట్టు పెట్టుకుని–ఆకు చెప్పులు